సత్తుపల్లిలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

మనం
ఖమ్మం-కొత్తగూడెం

ఆదివారం | 12 | మార్చి | 2023 పేజీలు : 9

ఎమ్మెల్సీ
కవితపై బండి సంజయ్ చేసిన
అనుచిత వ్యాఖ్యలకు జిల్లా వ్యాప్తంగా
నిరసనలు వెల్లువెత్తాయి. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో
బండి సంజయ్
దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

మండి పడ్డ బీఆర్ఎస్ శ్రేణులు

– బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గం కేంద్రంలో ఖమ్మం బీఆర్ఎస్ నగర పార్టీ అధ్వర్యంలో ఖమ్మం నగరం ఇల్లందు క్రాస్ రోడ్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. తొలుత రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయం నుండి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టి బొమ్మతో శవయాత్ర నిర్వహించి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఇల్లందు సర్కిల్ నందు దిష్టిబొమ్మ ను దహనం చేశారు. నిరసనలో మేయర్ పునుకొల్లు నీరజ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ..ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యలకు చోటు లేదు. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక రాజకీయ విలువలు పడిపోయాయని అన్నారు.ప్రజాప్రతినిధులుగా ఉన్న ఒక మహిళ పట్ల ఇంత నీచంగా మాట్లాడటం సిగ్గుచేటని అలాంటి వ్యక్తి ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడు గా ఉండడం మహిళల దురదృష్టకరమన్నారు.తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించి, ఉద్యమ నేత బిడ్డగా తండ్రి అడుగుజాడల్లో నడిచి తెలంగాణ సాంస్కృతిని ప్రపంచనికి ఎలుగెత్తిచాటిన వ్యక్తి కవిత అని అలాంటి తనపై విషం చిమ్మడం బాధాకరమన్నారు.మాకు మా పార్టీకి మహిళ సంక్షేమం, రక్షణ, అభివృద్ధి ముఖ్యమని, ఇక్కడ ప్రవేశపెట్టిన అనేక పథకాలు, మహిళా సాధికారిత పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి గుర్తు చేశారు.బిజెపికి అరాచకాలు, సంస్కారం లేని మాటలే గుర్తుకు వస్తాయని, హైదరాబాద్ మహనగరాన్ని పాలించే అవకాశం మహిళకు ఇచ్చారు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని కానీ మీరు మహిళల పట్ల కుసంస్కారం ప్రదర్శించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిగర్భంలో నుంచి కాటికి వెళ్లే వరకు అనేక రకాలుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దిశానిర్దేశంలో మహిళలు గ్రామాల నుండి రాష్ట్రాలను పాలించే

9లో..

నేటి ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు పూర్తి

– 10 నుంచి 15 వేల మందికి పైగా హాజరవుతారని అంచనా
– ఏర్పాట్లు పరిశీలించిన దయాకర్‌రెడ్డి, మువ్వా విజయ్‌బాబు

సత్తుపల్లి, మార్చి 11 (మనం న్యూస్) : సత్తుపల్లి పట్టణ పరిధిలోని సిద్ధారం రోడ్డు నందుగల ఎమ్మార్ గార్డెన్ ఎదురుగా సత్తుపల్లిలో పొంగిలేటి ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు పూర్తయినట్లు క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు తెలిపారు, పొంగులేటి స్వంత నియోజకవర్గమైన సత్తుపల్లిలో ప్రతిష్టాత్మంగా నిర్వహించే ఈ సమ్మేళనానికి సుమారు 15 వేలు జనాలు హాజరయ్యే అవకాశం ఉందని, వచ్చిన వారందరికీ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని భద్రతా ఏర్పాట్లతో పాటు పూర్తి పార్కింగ్ సదుపాయంతో విశాలమైన వేదికను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు, ముందుగా పొంగిలేటి కి ఘన స్వాగతం పలికేందుకు సత్తుపల్లి సింగరేణి పరిధి వెంగళరావు నగర్ నుంచి స్థానిక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సభా నిర్వాహకులు తెలిపారు, ఈ సభ ద్వారా పొంగులేటి

9లో..

చెట్లను మింగేస్తున్న తిమింగలాలు

– నీరు గారి పోతున్న హరిత హారం లక్ష్యం
– పర్మిషన్ లే వారికి అండ
– యథేచ్ఛగా కలప అక్రమ రవాణా ?
– చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

బోనకల్, మార్చి 11 (మనం న్యూస్) : ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది.అటవీని రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. స్థానిక మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పారుపల్లి పూర్ణచంద్రరావు అనే రైతు తన వ్యవసాయ పొలంలో ఉన్న 25 టేకు చెట్లకు అనుమతి తెచ్చుకోవడం జరిగింది.కానీ కేవలం ఆతని పొలంలో ఒక ఎనిమిది చెట్లను మాత్రమే నరకడం జరిగింది.తన కానుగట్టు ఆనుకుని ఉన్న అదే గ్రామానికీ చెందిన వంగాల నాగేశ్వరరావు ఎటువంటి అనుమతులు లేకుండా 15టేకు చెట్లను అమ్మ కోవడం జరిగింది. సదరు వ్యాపారి ఎటువంటి అనుమతులు లేకపోయినా అక్రమంగా

9లో..

ప్రమాణాలున్న పాఠశాలలకే మనుగడ

కంప్యూటర్ విప్లవంతో ఉపాధ్యాయ రంగం సంక్షోభంలో లేదు

యాజమాన్యాలు, తల్లిదండ్రులు , విద్యార్థుల మధ్య నలుగుతున్న ఉపాధ్యాయుడు

ఉపాధ్యాయుల కొరతను అధిగమించటానికి సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

గురుశిష్య పరంపర బంధాలకు ఏదీ ప్రత్యామ్నాయం కాదు

పిల్లల దైనందిన జీవితంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

‘టాక్ విత్ అట్లూరి’తో గీతాంజలి విద్యాసంస్థల ఛైర్మన్ అప్పారావు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 9(మనం న్యూస్) : ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తున్న పాఠశాలలకే మనుగడ ఉందని గీతాంజలి విద్యాసంస్థల ఛైర్మన్ అప్పారావు పేర్కొన్నారు. పిల్లల దైనందిన జీవితంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మధ్య ఉపాధ్యాయులు నలిగిపోతున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. విద్యారంగ పరిస్థితి, వస్తున్న మార్పులు, భవిష్యత్లో రావాల్సిన మార్పులు తదితర అంశాలపై ‘టాక్ విత్ అట్లూరి’ కార్యక్రమంలో అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

అట్లూరి : మూడు దశాబ్దాల విద్యా రంగ అనుభవం ఉన్న మీరు ఇప్పటి విద్యా వ్యవస్థను ఎలా నిర్వచిస్తారు?

అప్పారావు : నేను 1992 వ సంవత్సరం లో విద్యారంగం లోకి ప్రవేశించాను. ఈ 30 ఏండ్లలో పెను మార్పులు గమనించాను. విద్యాసంస్థల సంఖ్య పెరిగింది. ప్రపంచ స్థాయిలో ఉద్యోగాల సంఖ్య పెరగడం వలన విద్యార్థులలో పోటీ తత్వం పెరిగింది. అదే స్థాయిలో వారిపై ఒత్తిడి కూడా పెరిగింది. ఇప్పుడు ఆన్లైన్ విద్య, నైపుణ్యం – అభివృద్ధి కార్యక్రమాలు, డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫాంలు ,గ్రేడింగ్ సిస్టం, తరగతి గదులలో విద్యాసాంకేతికతను ఉపయోగించడం, ఇటీవల ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం అయినా కాని విద్యావ్యవస్థ కొన్ని సమస్యలను ఎదుర్కొంటుంది. విద్యాసంస్థలలో పూర్తిస్థాయి వసతులు నెలకొల్పలేకపోవడం, బడ్జెట్ లేకపోవడం, గ్రేడ్లపై ఒత్తిడి, చాలా పోటీ, ఓవరాల్ గ్రోత్ పై దృష్టి పెట్టడం లేదు, శిక్షణ లేకపోవడం వంటివి సమస్యలు ఉన్నాయి. ఇలాంటి సమస్యలపై ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలవారు శ్రద్ధ పెడితే విద్యావ్యవస్థ గాడిలో పడుతుంది.

అట్లూరి : విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణం ఇప్పుడు ఎలా ఉంది? మీ సంస్థ కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

అప్పారావు : 30 సంవత్సరాలుగా విద్యార్థుల వ్యక్తిత్వాన్ని గమనిస్తున్నాను. పదేళ్లక్రితం వరకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య చక్కటి సహకారం ఉండేది. ఒక రకమైన అనుబంధం ఉండేది. ఉపాధ్యాయులుంటే విద్యార్థులకు గౌరవం ఉండేది. రాను రాను వారిద్దరి మధ్య అంతరాలు పెరిగాయి. ఇప్పుడు విద్యార్థులను ఉపాధ్యాయులు ఒక్క మాట అనలేని పరిస్థితి. దీంతో విద్యార్థులలో ధీమా పెరిగి తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారు. తల్లిదండ్రులంటే గౌరవం లేదు. విద్యార్థులు విలువలు, బాధ్యతను మరిచి ప్రవర్తిస్తున్నారు. ఇటీవల మొబైల్ వారి ప్రపంచమయింది. చదువు మీద ధ్యాస తగ్గింది. దీని ప్రభావం విద్యార్థుల కెరీర్ మీద పడుతోంది. తత్ఫలితంగా విద్యార్థులు చక్కటి భవిష్యత్తును కోల్పోతున్నారు. ఇలా 90 శాతం మంది ఉన్నారు. మిగిలిన 10 శాతం మంది మాత్రం భవిష్యత్ పట్ల చక్కటి అవగాహన కలిగి ఉన్నారు.

అట్లూరి : దాదాపు 20 సంవత్సరాల వయసు గల మీ విద్యాసంస్థ ప్రత్యేకత ఏమిటి?

అప్పారావు : మేము ముఖ్యంగా విద్యార్థుల వ్యక్తిత్వం – క్రమశిక్షణ – విద్యఅనేదానికి ప్రాధాన్యత ఇస్తాం. వివిధ రకాల యాక్టివిటీస్ తో విద్యార్థులలో సంపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నాం. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్లేవే తరహాలో విద్యాబోధన. 3, 4 , 5 తరగతులకు ఒలంపియాడ్ తరగతులు, హైస్కూల్ విద్యార్థులకు ఐ.ఐ.టి ఫౌండేషన్ కోర్సును నిర్వహిస్తున్నాం. అలాగే అవుట్డోర్, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ,డిజిటల్ తరగతులు, సెమినార్స్, అలాగే సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ,లైబ్రరీ సదుపాయాలు కల్పిస్తున్నాం .ఏరోబిక్స్, యోగా లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు విసుగు లేకుండా విద్యను నేర్చుకుంటున్నారు.

అట్లూరి : ఉపాధ్యాయ వర్గంలో వచ్చిన మార్పులు ఏమిటి?

అప్పారావు : ఇప్పటి ఉపాధ్యాయులు చక్కటి విద్యార్హతలను, బోధనా అనుభవాన్ని కలిగి ఉన్నారు. తమ వృత్తి నైపుణ్యాలను డిజిటల్ సాంకేతికతో పెంపొందించుకుంటున్నారు. ఇప్పుడు అమలువుతున్న ఇ.ఇ.ఉ విధానాన్ని తరగతి గదులలో అమలు చేస్తున్నారు. విద్యార్థులను తమ సబ్జెక్టులోనే కాకుండా వారి వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నారు. ఇంతకు ముందు ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణను, విలువలను, విద్యను నేర్పించడానికి వారి పట్ల కొంత కఠినంగా ఉండేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. కఠినంగా ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులను ఏమైనా అంటే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వ్యతిరేకత వస్తోంది. అందువల్ల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల కఠినంగా ఉండలేకపోతున్నారు.

అట్లూరి : గతంలో విద్యావంతులైన నిరుద్యోగులు విద్యాసంస్థలు స్థాపించి స్వశక్తితో ముందుకు సాగేవారు. నేడా పరిస్థితి లేకపోవడానికి కారణాలు...?

అప్పారావు : ఇంతకుముందు పాఠశాలలు, కళాశాలలు స్థాపించడానికి అంత వ్యయమయ్యేది కాదు. ఇప్పుడు చాలా ఖర్చుతో కూడుకొని ఉన్నది. పాఠశాలను గాని, కళాశాలను గాని పూర్తి సదుపాయాలతో ఏర్పాటు చేయాలంటే కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. భూముల విలువలు పెరిగాయి. ఇప్పటి పేరెంట్స్ అభిరుచులకనుగుణంగా భవనాలు నిర్మించడానికి, పూర్తి స్థాయి వసతులు ఏర్పరచడానికి చాలా ఖర్చవుతుంది. ఇంతా చేస్తే కార్పొరేట్ విద్యాసంస్థల రూపేణా ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు ఇంటర్నేషనల్ స్కూల్ లకు, కార్పోరేట్ స్కూళ్లకు తమ పిల్లలను చదువు కోసం పంపుతున్నారు. అందువలన ఇప్పటి పరిస్థితిలలో విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలంటే చాలా ఇబ్బందులున్నాయి.

అట్లూరి : భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా పాఠ్యప్రణాళికలు ,ముఖ్యంగా పరిశోధనాత్మక విద్యా విధానం లేకపోవడం వలన దేశమేధస్సు నిర్వీర్యం అవుతుందనే బాధ మేధావుల్లో ఉంది.. ఇది వాస్తవమేనా?

అప్పారావు : ఈ వాదన కొంతవరకు నిజమే కానీ నేడు భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా పాఠ్యప్రణాళికలు, ముఖ్యంగా పరిశోధనాత్మక విద్యా విధానం వైపుగా అడుగులు పడుతున్నాయి. భారతీయ విద్యా వ్యవస్థ కంఠస్థం, రోట్ లెర్నింగ్ పై బలమైన ప్రాధాన్యతనిస్తోంది. ఇది విమర్శనాత్మక ఆలోచన నైపుణ్యాలు మరియు ఆచరణాత్మక అనువర్తనం లేకపోవడానికి దారితీస్తుంది. అనేక పాఠశాలలు, కళాశాలలు ప్రత్యేకంగా శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రయోగాత్మకంగా నేర్చుకోవడానికి పరిమిత వనరులు మరియు సౌకర్యాలను కలిగి ఉన్నాయి. ఏదేమైనప్పటికీ ఇటీవల సంవత్సరాల లో సమర్థులైన విద్యార్థులను అభివృద్ధి చేయడంలో ఆచరణాత్మక విద్య మరియు అనుభవపూర్వకమైన అభ్యాసం ప్రాధాన్యతను గుర్తించడం పెరుగుతుంది. అనేక పాఠశాలలు, కళాశాలలు వారి సైద్ధాంతిక కోర్సులకు అనుబంధంగా మరిన్ని ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, ఇంటర్న్ షిప్ లు మరియు ఆచరణాత్మక శిక్షణా కార్యక్రమాలను చేర్చడం ప్రారంభించాయి.

అట్లూరి : తల్లిదండ్రుల దృక్పథంలో మీరు గమనిస్తున్న మార్పులు? మీరిచ్చే సందేశం?

అప్పారావు : తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలల్లో చేర్పిస్తే తమ బాధ్యత పూర్తి అయినట్లు ఫీలవుతున్నారు. అంతా విద్యాసంస్థల వారే చూసుకుంటారులే అని అభిప్రాయం ఉంది. పిల్లలతో సరైన సమయం గడపడం లేదు. వారేం చేస్తున్నారో, ఏమి చదువుతున్నారో గమనించడం లేదు. విద్యార్థుల పట్ల వారికి క్రమశిక్షణ ,చక్కటి విలువలను నేర్పడానికి ఉపాధ్యాయులు కఠినంగా ఉంటే తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదు. ఈ పరిస్థితులు మారాలి. ప్రతిరోజు పిల్లలు పాఠశాలలో ఏమి నేర్చుకున్నారో గమనించాలి. వారి మార్కులను గమనించాలి. విద్యాసంస్థ నిర్వాహకులతో తరచుగా మాట్లాడాలి. వారి పిల్లల నడవడిక , చదువు ఎలా ఉందో తెలుసుకోవాలి. పిల్లల ఇబ్బందులను తెలుసుకొని, స్నేహపూర్వకంగా మాట్లాడి తొలగించాలి. మార్కుల కోసం, ర్యాంకుల కోసం ఒత్తిడి తేవద్దు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి. పిల్లలతో స్నేహితులుగా ఉండి ధైర్యం చెప్పాలి. ఉపాధ్యాయుల గొప్పతనాన్ని గురించి వివరించి వారిపై పిల్లలకు గౌరవం పెంపొందించేటట్లు కృషి చేయాలి.

టాక్ విత్ అట్లూరి

మోడీ పాలనలో ప్రజాస్వామ్యం హాస్యాస్పదం

– కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 17 నుంచి జనచైతన్య యాత్రలు
– 29న హైదరాబాదులో భారీ బహిరంగ సభతో ముగింపు
– రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుంచి ప్రారంభం
– 19న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశం
– సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

ఖమ్మం, మార్చి 11 (మనం బ్యూరో) : ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం హాస్యాస్పదంగా మారిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ వ్యాఖ్యానించారు. గవర్నర్ల రూపంలో కేంద్రం రాష్ట్రాలపై విచ్చలవిడి అధికారాన్ని చలాయిస్తోందని అన్నారు. ప్రతిపక్షాలు, మీడియా, ప్రశ్నించే గొంతుకులను బిజెపి ప్రభుత్వం నొక్కి వేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 17వ తేదీ నుంచి 29 వరకు జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మూడు చోట్ల నుంచి ప్రారంభించే ఈ యాత్రలు ఈనెల 29వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 17వ తేదీన హనుమకొండ నుంచి మొదలయ్యే యాత్రను పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని తెలిపారు. 23వ తేదీన ఆదిలాబాద్ నుంచి మొదలయ్యే యాత్రను పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, 24వ తేదీన నిజామాబాద్ నుంచి మొదలయ్యే యాత్రను మరో పొలిట్ బ్యూరో సభ్యుడు విజయ రాఘవన్ ప్రారంభిస్తారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 13 రోజులపాటు కొనసాగే ఈ యాత్రలు 29న హైదరాబాదులో ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ప్రకాష్ కారత్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్పొరేట్లకు దోచిపెట్టడమే బిజెపి పాలనగా సాగుతుందన్నారు. మోడీ ప్రధాని అయ్యే నాటికి పదివేల మంది ప్రపంచ సంపన్నుల్లో ఒక్కడిగా ఉన్న గౌతమ్ అదానీ 9 ఏళ్లలో మూడో స్థానానికి చేరాడంటే బిజెపి ఎంతలా కార్పొరేట్లకు దోచిపెడుతుందో అర్థం అవుతోంది అన్నారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, బొగ్గు బావులు, విద్యుత్తు, రోడ్లు, భూమి, వ్యవసాయం, మార్కెట్లు ఇలా అన్నింటినీ పెట్టుబడుదారులకు ధారా దత్తం చేసే చర్యలను నిరసిస్తూ సిపిఐ(ఎం) జన చైతన్య యాత్రలు కొనసాగుతాయి అన్నారు. రాష్ట్రాలపై గవర్నర్ల రూపంలో కేంద్రం విచ్చలవిడి పెత్తనం చెలాయిస్తుందని ఆరోపించారు. రాష్ట్రాల పాలనలో గవర్నర్ల జోక్యం అధికమైందన్నారు. చివరకు ఏ మంత్రులను తొలగించాలో దిశా నిర్దేశం చేసే స్థాయికి గవర్నర్ల పెత్తనం వెళ్ళిందన్నారు. ఉపాధి హామీ, వ్యవసాయ సబ్సిడీలలో కోతలు పెడుతుందన్నారు. మతం పేరుతో జనాన్ని బీజేపీ మభ్యపెడుతోందన్నారు. సివిల్ కోడ్ లు, లవ్ జిహాద్ లు పేరుతో చట్టాలు తెస్తుందన్నారు. చర్చి ఫాదర్ లపై దాడులు నిర్వహిస్తోందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మైనార్టీలను రెండో తరగతి పౌరులుగా పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. దాడులు, అణచివేతలపై ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. బీబీసీ ఛానల్ పై నిషేధం, ఎన్డీటీవీ ని కొనుగోలు చేయడం దానిలో భాగమని తెలిపారు. కేంద్రంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలనూ జన చైతన్య యాత్రలో ప్రస్తావిస్తామన్నారు. 21 నుంచి 25వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 450 కి.మీ మేర యాత్ర కొనసాగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో 13 కేంద్రాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఒక్కో సభకు మూడు నుంచి 6000 మంది వరకు హాజరవుతారని తెలిపారు. 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్లతో యాత్ర కొనసాగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో వారం రోజుల పాటు కొనసాగే యాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల యువజన సంఘం పివైయల్ జిల్లా కార్యదర్శిగా గౌరెపాటి రమేష్

తిరుమలాయపాలెం, మార్చి 11 (మనం న్యూస్) :

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా మహాసభలు ఈరోజు ఏన్కూరు మండల కేంద్రం లో జరిగాయి ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా గౌరెపాటి రమేష్ కి సంఘం పూర్తి బాధ్యతలు అప్పచెప్పుతు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన గౌరెపాటి రమేష్ గత 20 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం నుండి అంచలంచలుగా ఎదుగుతూ ప్రగతి శీల భావాలు కలిగి నిరుద్యోగ హక్కులకై పోరాటం చేస్తూ నిన్నటి వరకు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి నేడు జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగిందని ఆయన ఎన్నిక పట్ల గ్రామస్తులు మరియు మండల ప్రజలు యువజన శ్రేణులు హర్షం చేశారని ఈ సందర్భంగా గౌరెపాటి రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుద్యోగ యువకులకు పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు మోసం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని రానున్న రోజులలో నీరుద్యోగుల హక్కుల కోసం ఉద్యోగ అవకాశాల కోసం నిరంతరం దశల వారి కార్యక్రమాలు చేస్తూ ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు నిరుద్యోగుల పక్షాన నిలబడి కొట్లాడుతానని వారు అన్నారు రాష్ట్రంలో లక్షల కొద్ది నిరుద్యోగులు ఉండగా వేళల్లో నోటిఫికేషన్లు వేసి అవి ఆన్లైన్ పేరుతో లక్షల కొద్ది ఫీజును వసూలు చేశారని నీరుద్యోగులకు 2015 నుండి ఇస్తానన్న నిరుద్యోగ భృతి నేతికి అమలు అమలు చెయ్యలేదని తక్షణమే నిరుద్యోగ భృతి అమలు చేయాలని రానున్న రోజుల్లో యువజన ఉద్యమాలను బలోపేతం చేయడం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల పక్షాన నిలబడి కొట్లాడుతానని వారు పేర్కొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ధనసరి సూర్య

పాల్వంచ టౌన్, మార్చి 11 (మనం న్యూస్) :

శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ జగన్నాధపురం ఎస్సార్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ ఆశ్వాపూరం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,లక్ష్మి గార్ల వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు ధనసరి సీతక్క తనయుడు ధనసరి సూర్య, ఆయన వెంట సామాజిక సేవ కార్యకర్త అరేం ప్రశాంత్,కృష్ణ రావు తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పినపాక, మార్చి 11 (మనం న్యూస్) : పినపాక మండలంలో మార్చి 15వ తేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని ఇంటర్మీడియట్ పరీక్షల చీఫ్ సూపర్డెంట్ కే దేశపతి తెలియజేశారు. శనివారం పినపాక మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడారు. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 256 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 219 మంది ఈ పరీక్షా కేంద్రంలో హాజరవుతున్నట్లుగా తెలియజేశారు. ఈసారి ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులు సైతం కరకగూడెం నుండి ఇక్కడ హాజరవుతున్నట్లుగా తెలియజేశారు. మంచినీటి సౌకర్యంతో పాటు, విద్యుత్ సౌకర్యం సైతం కల్పించామని ఆయన తెలియజేశారు. టాయిలెట్లు మాత్రం ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని ఆ విషయమై అధికారులకు కూడా తెలియజేసినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో బి సురేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

– ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి

లక్ష్మీదేవిపల్లి, మార్చి 11 (మనం న్యూస్) : లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ పెద్ద తండాలో శనివారం నాడు బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, రామ్ నాయక్, దుబ్లో, రుప్ల, రామకోటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయాలు ఈ రోడ్లు

– కారు, ఆటో ఢీ

– ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు
– పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ

దుమ్ముగూడెం, మార్చి 11 (మనం న్యూస్) : మండల పరిధిలోని నరసాపురం తూరుబాక గ్రామాల మధ్యలో ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురైంది. అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీలు, ఇతరత్రా వాహనాలు వలన ప్రధాన రహదారి పగిలి గుంతల మయంగా మారింది. ప్రధానంగా మలుపుల వద్ద ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. శనివారం తూర్భాక బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు కారు,ఆటో ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షత్రగాత్రులను వైద్య సేవ నిమిత్తం భద్రాచలంకు తరలించారు. పొంచి ఉన్న ప్రమాదాలకు నిలవగా ఈ రహదారి ఉన్నా కూడా ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ రహదారుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఈ రహదారుల గురించి అనేకమార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన ఆర్ అండ్ బి శాఖ అధికారుల తీరు మారడం లేదు. అంతేకాకుండా మండలంలో పర్ణశాల పుణ్యక్షేత్రంలోని సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం దగ్గర పడుతుండడంతో, స్వామి వారి కళ్యాణ మహోత్సవ సమయంలో యాత్రికుల వాహనాల వల్ల రద్దీ ఎక్కువై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే ఈ రహదారిలో ఇటీవల కాలంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ఈ ప్రధాన రహదారిపై ఇకనైనా దృష్టి సారించి రహదారికి మరమ్మత్తులు చేసి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

న్యూఢిల్లీలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

– ఎంపీపీల నిరసన

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అవమానకరమైన రీతిలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం న్యూఢిల్లీ లో స్టడీ టూర్ లో ఖమ్మం జిల్లా కు చెందిన ఎంపీపీలు తెలంగాణ భవన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దేశ్ కి బచావ్ మోడీ క హటావ్ అంటూ నినదించారు.కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ని వెంటనే అరెస్టు చేయాలని ఎంపీపీలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.రాజకీయ దురుద్దేశంతోనే కవితను లిక్కర్ స్కామ్ లో ఇరికించాలని చూస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ భవన్ వద్ద బీజేపీ కి వ్యతిరేకంగా బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఎంపీపీలు సామినేని హరిప్రసాద్ (ముదిగొండ), దొడ్డా శ్రీనివాసరావు (తల్లాడ), ఎల్. విసీల్ కుమార్ (పెనుబల్లి), పగుట్ల వెంకటేశ్వరరావు (వేంసూర్), కొపూరి పూర్ణయ్య (చింతకాని), బాణోత్ శ్రీనివాస్ (కూసుమంచి), బొడా మంగీలాల్ (తిరుమలాయపాలెం) , భూక్యా గౌరీ, భూక్యా లాల్య (రఘునాథపాలెం), వజ్జా రమ్య , వజ్జా శ్రీనివాసరావు (నేలకొండపల్లి), దొడ్డా హైమావతి, దొడ్డా శంకర్ రావు(సత్తుపల్లి), కోట పావని, వేల్పుల భాస్కర్ రావు (వైరా),మాలోత్ శకుంతల, మాలోత్ కిషోర్ (సింగరేణి), దేవరకొండ శిరీష, దేవరకొండ చిరంజీవి (ఎర్రుపాలెం), కంకణాల సౌభాగ్యం, కంకణాల గోపాలరావు (బోనకల్), బాణోత్ సునీత, బాణోత్ రాందాస్ (కామేపల్లి) తదితర 23 మంది సభ్యులు ఉన్నారు.

ఎంపీ నామ ఆహ్వానంతో న్యూఢిల్లీలో ఖమ్మం జిల్లా ఎంపీపీల స్టడీ టూర్

– విజ్ఞాన సముపార్జన కోసం వివిధ చారిత్రక ప్రదేశాల సందర్శన

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు స్టడీ టూర్ లో భాగంగా ఖమ్మం జిల్లాకు చెందిన ఎంపీపీల బృందం శనివారం న్యూఢిల్లీ చేరుకుంది.విజ్ఞాన సముపార్జనలో భాగంగా న్యూఢిల్లీలోని పలు చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రదేశాలను ఈ సందర్భంగా సందర్శించి తిలకించారు.ఈరోజు చారిత్రక ప్రదేశాలైన హ్యూమాయూన్ స్మారక మందిరం (సమాధి), ఇండియా గేట్ , రెడ్ పోర్ట్, లోటస్ టెంపుల్, కాల్ కజయ్ మందిర్, హనుమాన్ టెంపుల్, టెర్మినల్ తదితర చారిత్రక ప్రదేశాలను ఎంపీపీలు సందర్శించారు. ఈ బృందం లో ఎంపీపీలు సామినేని హరిప్రసాద్ (ముదిగొండ), దొడ్డా శ్రీనివాసరావు (తల్లాడ), ఎల్. విసీల్ కుమార్ (పెనుబల్లి), పగుట్ల వెంకటేశ్వరరావు (వేంసూర్), కొపూరి పూర్ణయ్య (చింతకాని), బాణోత్ శ్రీనివాస్ (కూసుమంచి), బొడా మంగీలాల్ (తిరుమలాయపాలెం) , భూక్యా గౌరీ, భూక్యా లాల్య (రఘునాథపాలెం), వజ్జా రమ్య , వజ్జా శ్రీనివాసరావు (నేలకొండపల్లి), దొడ్డా హైమావతి, దొడ్డా శంకర్ రావు(సత్తుపల్లి), కోట పావని, వేల్పుల భాస్కర్ రావు (వైరా),మాలోత్ శకుంతల, మాలోత్ కిషోర్ (సింగరేణి), దేవరకొండ శిరీష, దేవరకొండ చిరంజీవి (ఎర్రుపాలెం), కంకణాల సౌభాగ్యం, కంకణాల గోపాలరావు (బోనకల్), బాణోత్ సునీత, బాణోత్ రాందాస్ (కామేపల్లి) తదితర 23 మంది సభ్యులు ఉన్నారు.ఆదివారం కూడా ఆగ్రా తో పాటు పలు చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు.

నేడు రావెళ్ళ భవనంలో మెడికల్ క్యాంపు

నేలకొండపల్లి, మార్చి 11 (మనం న్యూస్) : నేడు మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు సేవా కమిటీ నిర్వాహకులు ఏటుకూరి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్ తో పాటు సాధారణ వైద్య సేవలకు కూడా వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. డాక్టర్ కే అనుదీప్ (ఎండి జనరల్ మెడిసిన్) డాక్టర్ గుడిపూడి రాజేష్ (చెవి ముక్కు గొంతు) ఈ ఎన్ టి స్పెషలిస్ట్ రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. అవకాశం ఉన్నవారు షుగర్ టెస్టను బయట చేయించుకుంటే వారికి వెంటనే మందులు అందిస్తామన్నారు. అవకాశం లేనివారు మెడికల్ క్యాంపులో ఉదయం ఆరు గంటలకు హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు. నేలకొండపల్లిలోని ఆంధ్ర బ్యాంకు రోడ్ లో ఉన్న శ్రీ శ్రీనివాస డయాగ్నొంట్ స్టిక్స్ సెంటర్ నందు, మెయిన్ రోడ్ లో పొట్టి శ్రీరాములు సెంటర్ నందు సాయి పారమిత డయాగ్నస్టిక్స్ సర్వీసెస్ నందు షుగర్, రక్త పరీక్షలు సగం ధరలకే చేస్తున్నందున రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కొనసాగే మెడికల్ క్యాంపులో రోగులు సకాలంలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత క్రీడలపై ఆసక్తి చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

– డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 11 (మనం న్యూస్) : సమాజంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలపై ఆసక్తి చూపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాత పాల్వంచ సాయినగర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం పాత పాల్వంచలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను కొత్వాల ప్రారంభించారు.పోటీలో గెలుపొందిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షిల్ ను బహుకరించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం,దేహాదారుడ్యం పెంపొందుతాయని అన్నారు.క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పట్టుదలతో సాధన చేస్తే జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా ఖ్యాతినర్జించవచ్చని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందుకూరి రాము,దారా చిరంజీవి,క్రీడా నిర్వాహకులు మురుపిటి వంశీ,కాకటి సంపత్,కంచర్ల రామారావు,కంచర్ల ప్రవీణ్, కంచర్ల అశోక్,చర్ల రాము,గంగపురి కృష్ణ, శామ్యూల్,కంచర్ల పవన్,కాకటి శేషగిరి, గంగపురి శేఖర్,చర్ల నాగేశ్వరరావు,సిద్దుల హుస్సేన్,తంబళ్ల నాగసత్యం,ఎండి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

దమ్మపేట, మార్చి 11 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం,ముష్టి బండ గ్రామంలో, శ్రీ ఆంజనేయ స్వామి వారి నూతన దేవాలయం విగ్రహం ప్రతీష్ఠ. అలాగే మందలపల్లి గ్రామంలో, నూతనంగా నిర్మించిన సీతారాములు ఆలయ లో విగ్రహం ప్రతీష్ఠ. మరియు ధ్వజస్తంభం నిర్మాణం ఈ కార్యక్రమాల్లో మూడు రోజుల నుండి ఘనంగా హోమాలు గణపతి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి శనివారం రెండు గ్రామాల్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాల్లో మరి అన్నదాన కార్యక్రమాలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొనడం జరిగింది వీరిలో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రావు జోగేశ్వరరావు మండల పశు వైద్యాధికారి మన్యం రమేష్ బాబు కె.వి సత్యనారాయణ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పోతినేని శ్రీరామ వెంకటరావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న జారే

– జారే ఆదినారాయణను సత్కరించిన ఆలయ కమిటి

దమ్మపేట, మార్చి 11 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం, ముష్టి బండ గ్రామంలో, శ్రీ ఆంజనేయ స్వామి వారి నూతన దేవాలయం విగ్రహం ప్రతీష్ఠ. అలాగే మందలపల్లి గ్రామంలో, నూతనంగా నిర్మించిన సీతారాములు ఆలయ లో విగ్రహం ప్రతీష్ఠ. మహోత్సవానికి ఆలయ కమిటీ సాధారంగా ఆహ్వానించి సాలువా తో సత్కరించిన అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గం నాయకులు జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో రావు గంగాధర్ ఎర్రగొర్ల రాధయ్య రావు పండు సాయల నర్సి గారు ప్రవీణ్ ,జట్టి వెంకటేశ్వరరావు పాషా మరియు పాల్గొన్నారు.

చిలకలగండి ముత్యాలమ్మ ఆలయ పాలక కమిటీని రద్దు చేయాలి : ఆదివాసి సంఘం

దమ్మపేట, మార్చి 11 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రం లో ఆదివాసీ నాయకులు ముఖ్య సమావేశం అయ్యారు. ఈ సమావేశం లో జె.ఎ.సి అధ్యక్షులు బండారు.సూర్యనారాయణ గారు మాట్లాడుతూ అశ్వారావుపేట మండలం వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మా వారి అలయం లో నూతన కమిటీ ఏర్పటు చేసారు.అని ఈ కమిటీ చైర్మన్ పదవీ ఐదవ షెడ్యూల్ ప్రాంతం లో పెసా కమిటీ తీర్మానా చేసి చైర్మన్ పదవీ ఆదివాసీలను ఎన్నుకోవలిసి ఉండగ దేవస్థానం నిర్వాహణ అధికారి ఆదివాసీ చట్టాలు తుంగ లో తొక్కి కనీసా స్థానిక సర్పంచ్ లేకుండ ఆదివాసీ గ్రామ పెద్దలు లేకుండ గ్రామ సభ తీర్మానాలు చేయకుండ ఏకగ్రీవంగా చేసి ఒక గిరిజనేతరులకు దొడ్డి ధారిన గిరిజనేతరుడి చైర్మన్ గా ఎన్నుకొని ప్రమాణస్వీకారం చేయించడం జరిగిందని వారు అన్నారూ. తక్షణమే ఈ పదవీ నీ రద్దు చేసి ఆదివాసీ లకు చైర్మన్ సహా పాలక సభ్యులు గా నియమించాలి అని,ఏజెన్సీ ప్రాంతాలు లో ఆదివాసీలు నోరు మేధాపకుండ ఉంటె ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనేతరులు ప్రతి విషయము లో జోక్యం, పెత్తనం,అధిపత్యం, రోజు రోజుకు శృతిమించుతున్నయి అని వారు హెచ్చరించారు.పాలక కమిటీ నీ రద్దు చెయ్యపోతే ఆదివాసీలు అంధరు ఏకం అయ్యీ పెద్ద ఉద్యమం చేస్తాము అని అన్నారూ. ఈ సమావేశం లో దమ్మపేట మండల ఆదివాసీ సీనియర్ నాయకులు తాటి పోతురాజు,వంకా .బాబూరావు, సోయం.రామ్మూర్తి,వాసం పోలరావు,కాసిని వెంకటేశ్వరరావు, మడకం.ప్రసాద్ గార్లు తధితరులు పాల్గొన్నారు

పోక్సో యాక్ట్ , ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలి

– వ్యవస్థీకృత నేరాలపై నిరంతరం నిఘా
– సీసీ కెమెరాల ఆవశ్యకత, ఏర్పాటుపై క్షేత్ర స్థాయిలో దృష్టి
– నేర సమీక్షలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

ఖమ్మం, మార్చి 11 (మనం బ్యూరో) : పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రెవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్షసమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....ఖమ్మం కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీ గ్రామంలో ప్రజలు స్వచ్ఛందం గాభాగస్వామ్యమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు.కాలేజీలలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం, యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.చట్టవిరుద్ధంగా వ్యవహరించే క్రిమినల్స్,తీవ్రమైన నేరాలకు పాల్పడే నిందుతులపై పిడీ యాక్ట్ అమలు కోసం ప్రతిపాదన పంపాలని, ఆయా కేసుల్లో నిందుతులకు శిక్ష పడేలా చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్టమైన నిఘా వ్యవస్థ రూపొందించి జిల్లా సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి తీవ్రమైన కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను పకడ్బందీగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ వారిగా పలు నేరాలపై సమీక్ష జరిపారు. నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, అడిషనల్ డిసిపి (ఎల్అండ్ఓ) కుమారస్వామి, ఏసీపీలు గణేష్,రామోజీ రమేష్, రెహమాన్, ప్రసన్న కుమార్, రామానుజన్, వెంకటస్వామి, రవి,పాపారావు, సిసిఆర్బిసిఐ గోపి వ మరియు వివిధ పోలీస్ స్టేషన్ ల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

13న అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం, మార్చి 11 (మనం న్యూస్) : బచ్చోడు లో కరపత్రాల తో విస్తృత ప్రచారం చేస్తున్న రైతు కూలి సంఘం నాయకులు ఈనెల 13వ తారీకు నాడు నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం కోరుతూ ఈరోజు బచ్చోడు గ్రామంలో కరపత్రాలతో విస్తృత ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గొర్రెపాటి వీరస్వామి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాత రైతు జీవనాధారం ప్రాణపదమైన వ్యవసాయ రంగాన్ని బడా కార్పొరేట్ వర్గాలైన అంబానీ ఆదానిలకు టోకుగా కట్టబెట్టుటకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలను పార్లమెంట్లో మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వాముకంగా ఆమోదించింది అని ఈ దుర్మార్గమైన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని సంవత్సర కాలంగా దేశ రైతాంగం ఢిల్లీలో విరోచితంగా పోరాటం నిర్వహిస్తూ చరిత్ర సృష్టించారని ప్రాణ త్యాగాలని లెక్కచేయకుండా లకింపూరి కేరి రైతులు నిలిచారని రైతంగం మీద రాజ ద్రోహం కేసులు పెట్టి జైల్లో నిర్బంధించారని ఎన్ని నిర్బంధమైన ఎదుర్కొని పోరాటం నిర్వహించిందని రైతన్న మొత్తం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక లక్షల కొద్ది పెట్టుబడి పెట్టి దిగుబడి రాక రైతాంగం మొత్తం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మార్కెట్లో కనీస మద్దతు ధరను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం రైతు కూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ ను ఈనెల 13వ తారీకు నాడు నేలకొండపల్లి మండలంలోని నిర్వహిస్తున్నామని ఈ జనరల్ కౌన్సిల్ను జయప్రదం చేయాలని వారు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు శీలం సుదర్శన్, నందిపాటి రామకృష్ణ ,గొర్రెపాటి రామచంద్రు, లచ్చయ్య, రమేశ్,తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

– మాజీ ఎంపీ మిడియం బాబురావు

భద్రాచలం, మార్చి 11 (మనం న్యూస్) :
గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం ప్రారంభమైన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న .. మాజీ ఎంపీ . టి ఏ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబూరావు, రాష్ట్ర కార్యదర్శి తుడుసం భీమ్రావు మాట్లాడుతూ వచ్చేనెల ఏప్రిల్ 26, 27 తేదీలలో సంస్కృతి సంప్రదాయాల కల్చరర్ ప్రోగ్రామ్స్ కార్యక్రమాలను ఏప్రిల్ 28 ,29 తేదీలలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గిరిజనుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని వేలాది మందితో భద్రాచలం పట్టణంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసీలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని గిరిజన చట్టాలను తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అట్లాంటి ప్రయత్నాలు మానుకోవాలని జీవో నెంబర్ త్రీ ని చట్టం రూపకల్పన చేయాలని ఆదివాసీలు సాగు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలని వలస ఆదివాసీలకు కూడా హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ఆదివాసీలకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం 15 కులాలను రాష్ట్ర ప్రభుత్వం 13 కులాలను ఎస్టీ జాబితాలో కలపడం సరికాదని ఐదో షెడ్యూల్ ప్రాంతంలో పెసా చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి వాళ్ళ యొక్క తెగ ఆచారాలు పక్కన పెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో కలపడం ని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆదివాసీలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆదివాసి అడ్వకేట్ పాయం రవి వర్మ ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది పూనెం వీరభద్రం ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా సరియం కోటేశ్వరావుని కోశాధికారిగా సోయం జోగారావును ఎన్నుకోవడం జరిగింది టి ఏ జి ఎస్ రాష్ట్ర సహకార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు గౌరీ నాగేశ్వరరావు పాయం నరసింహారావు మడివి నరసింహారావు కుంజ శ్రీను గౌరమ్మ తోడం తిరుపతిరావు మడి లక్ష్మి మడకం సతీష్ అప్క రంగయ్య సోయం సుబ్బు పోడియం వెంకటేశ్వర్లు రమేష్ ఇరప శ్రీనివాసరావు ఇంకా తదితరులు పాల్గొన్నారు

TAGS
సన్నాహక సమావేశం
REDMI NOTE 8 PRO

పేదల పాలిటి ఆపద్భాంధవుడు నామా

TS04 UD 6513

దమ్మపేట, మార్చి 11 (మనం న్యూస్) :
మందలపల్లి గ్రామానికి చెందిన కలపాల ముత్యాలు కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో పక్షవాతానికి గురి కాగా విషయం తెలుసుకున్న మందలపల్లి ఉప సర్పంచ్ దిశా కమిటీ సభ్యులు, ఫీడ్ ద నీడ్ సంస్థ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు ఎంపీ నామా గారికి విషయం తెలపగా వెంటనే స్పందించి అంబులెన్స్ ఏర్పాటుచేసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగంలో ఐసీయూలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సదుపాయం ఏర్పాటు చేసి పూర్తిగా నయం చేసి తిరిగి ఈరోజు తమ సొంత ఖర్చులతో అంబులెన్స్ ద్వారా మందలపల్లి తరలించగా గారపాటి సూర్యనారాయణ పేషెంట్ ముత్యాలను పరామర్శించి ధైర్యం చెప్పి నిరుపేదల అండగా ఎంపీ నామా గారి సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని ఎలాంటి సమయంలో అయినా ఏ విధమైన ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

ప్రభుత్వ అసంబద్ధ వారాబంధి విధానం వల్ల ఎండిపోయిన పంటలు

– సాగర్ ఆయకట్టులో ఎండిపోయిన మొక్కజొన్న, వరి పంటలకు ఎకరాకు రూ. లక్ష నష్టపరిహారం అందించాలి

– తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

కొణిజర్ల, మార్చి 11 (మనం న్యూస్): ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోయిన మొక్కజొన్న వరి పంట లకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చిన్న మునగాల రైతులు ఎండిపోయిన మొక్కజొన్న వరి పంట వద్ద ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఇరిగేషన్ అధికారులు సమన్వయం లేకపోవడం వల్ల ఖమ్మం జిల్లాలో వేల ఎకరాల్లో యాసంగి పంటలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొందని అన్నారు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఎడుమ కాల్వకు 11 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా కేవలం ఆరున్నర వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు అని పాలేరు రిజర్వాయర్ కు వచ్చే సరికి మూడు వేల క్యూసెక్కుల నీరు సరఫరా కావడం దీని మూలంగా ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందటం లేదు మరోవైపు వారాబంధి విధానాన్ని అమలు చేసి రైతుల పంటలను ప్రభుత్వం ఎండపెట్టింది అని, పంటలు ఎండిపోకుండా రైతులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి అపరభగీరత ప్రయత్నాలు చేసి అలసిపోయారు అని అన్నారు ఎండిపోయిన మొక్కజొన్న వరి పంటలకు ప్రభుత్వం బాధ్యత వహించి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు మండల నాయకులు చింతనిప్పు నరిసింహారావు, తాతా నగేష్, తాతా పుల్లయ్య, తాతా రామారావు, చెరకు మల్లి చిన్న పిచ్చి బాబు, కస్తాల సురేష్, గుడిమల్ల సర్వేష్,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలులో తరలిస్తున్న గంజాయి పాకెట్లను పట్టుకున్న ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు

మధిర, మార్చి 11 (మనం న్యూస్): ముంబై నుండి భువనేశ్వర్ భువనేశ్వర్ వెళ్ళు కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలు లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మధిర ఎక్సైజ్ స్టేషన్, ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్ఫోర్స్,ఖమ్మం మరియు జిఆర్ పోలీస్ కలసి నిర్వహించిన తనిఖీల్లో రెండు బ్యాగ్స్ లో 8 పాకెట్స్ ల లో మొత్తం (18) కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు మధిర ఎక్సైజ్ సీఐ కే. నాగేశ్వరరావు తెలిపారు. ఈ కేసు లో నిందితులు దొరకలేదని ,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ తనికీ లలో ఎస్ఐ శార్వాణి,సిబ్బంది ఖాసిం, లాలు, గోపయ్య, వలరాజు, లాజెర్,రియాజ్, ముస్తఫా , ఆర్ పి ఎస్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వయస్సు తక్కువ ఉన్నా.. అభివృద్ధిలో ముందుకు

– వైరా ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి, మార్చి 11 (మనం న్యూస్) : భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రానికి వయస్సు తక్కువగా ఉన్నా సిఎం కేసిఆర్ సారధ్యంలో అభివృద్ధిలో మాత్రం ముందకు దూసుకుని పోతుందని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్బంగా మండల తహాశీల్దార్ తూమాటి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 50సంవత్సరాలసుదీర్ఘంగా అనే మంది ముఖ్యమంత్రులు పాలించినా సాధ్యంకాని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అతి తక్కువ కాలంలో కేసిఆర్ సారధ్యంలోనే జరిగిందన్నారు. తెలంగాణపై తమ అక్కసు చూపిస్తున్న బిజేపి పాలిత రాష్ట్రాలలో ఏ ఒక్కపథకమైన తెలంగాణ కంటే ఉన్నతంగా ఉన్నాదా బీజేపి నాయకుల చెప్పాలన్నారు. అభివృద్ధిని చూసి ఒర్వలేక కేసిఆర్‌ను ఇబ్బంది పెడుతున్నారని, ప్రజలందరూ మద్దతు తెలిపి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసిఆర్ అడగకుండానే పథకాలు ఇస్తున్నాడన్నారు. వివాహానికి అయిన ఖర్చు కొంతైనా తమ వంతుగా సహాయం చేయాలనే అలోచన నుండి కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల మేనేఫెస్టో అమలు చేయడానికే ఆపసోపాలు పడే పాలకులు ఉన్న ఇతర రాష్ట్రాలలో మేనిఫేస్టోతో పాటు అడగకుండానే అనేకపథకాలు అందచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కేసిఆర్ అంకిత బావం ప్రజలపై ఉన్న ప్రేమ ఈ పథకాలోనే తెలుస్తుందన్నారు. తెలంగాణలో కేసిఆర్ ముడోసారి ముఖ్యంత్రి అయ్యే విధంగా ప్రజలందరూ దీవించాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, సర్పంచ్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు భూక్యా రంగారావు, ధారావత్ పాండ్యా నాయక్, దిశ కమిటీ సభ్యులు బాణోత్ కుమార్, సర్పంచ్‌లు కురసం సత్యనారాయణ, సక్రాం, సోసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, యూత్ సెల్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, షాదీఖానా చైర్మన్ షేఖ్ షఫీ, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీరా వీరన్న, తోటకూరి రాంబాబు, భాగం నాగేశ్వరరావు, ఎంపిడివో ఎం చంద్రశేఖర్, ఆర్ఐ బానుప్రసాద్, విఆర్ఏలు తదితరలు పాల్గొన్నారు.

సిపిఐ రాంప్రసాద్ సహకారం మరువలేనిది

– జి ఎస్ ఈ ఎల్ సి, భద్రాచలం పాస్టర్లు

భద్రాచలం, మార్చి 11 (మనం న్యూస్) : సిపిఐ నాయకులు రాంప్రసాద్ సహకారం మరువలేనిదని జి ఎస్ ఈ ఎల్ సి పాస్టర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ సంస్థకు సంబంధించిన భూముల విషయంలో కొందరు వ్యక్తులు వారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినప్పుడు తాము సిపిఐ నాయకులు రాంప్రసాద్ ని సంప్రదించడం జరిగిందని, ఆయన సహకారంతోనే తాము ఇబ్బందులను అధిగమించగలిగామని భద్రాచలం ప్రముఖ క్రిస్టియన్ సంస్థ జి ఎస్ ఈ ఎల్ సి పాస్టర్లు తెలిపారు.గత సంవత్సరంలో కొందరు వ్యక్తులు ఫోర్జిరి డాక్యుమెంట్లతో తమ స్థలాన్ని అమ్మేందుకు ప్రయత్నించగా సంస్థ తరుపున సిపిఐ నాయకులు రాంప్రసాద్ ని సంప్రదించడం జరిగిందని, విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే, ఆయన మా పట్ల న్యాయం ఉందని గుర్తించి మా తరపున నిలుచున్నారని, ఆయనకు ఎప్పటికీ మేము రుణపడి ఉంటామని వారు తెలిపారు.తమ సంస్థకు సంబంధించిన ఎటువంటి భూములు రాంప్రసాద్ పేరు మీద పట్టాలు చేయటం జరగలేదని, మాకు సహకరించిన వ్యక్తులపై అనవసరమైన నిందలు వేయటం సరికాదని పాస్టర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కష్ట సమయంలో మా సంస్థ పట్ల, మా దివంగత నాయకుడు రెవరెండ్ డాక్టర్ పాల్రాజ్ పట్ల గౌరవం ఉండి మాకు సహకరించిన ప్రతి వ్యక్తి కి, పార్టీ సంఘాలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని పాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ఈ ఎల్ సి అధ్యక్షులు, కార్యదర్శి ఇతర సభ్యులు పాల్గొన్నారు. రెవ నూపా తిమోతి,రెవా. సొంది పాల్ సత్యం, రెవ . గొట్టాల పాల్ సుధాకర్,రెవ జాన్ పున్నయ్య,రెవ రమేశ్, రెవ జాన్సన్ ,రెవ మాచర్ల ఆశీర్వాదం,రెవ మరపట్ల జోసెఫ్, వ కోట కరుణాకర్ పాస్టర్ కృపా రావ్పా, స్టర్ శాంత కుమారి కనితి పాల్ రాజ్ , మార్కు సోంది యోహాను,పాస్టర్ ఇర్మియా, పాస్టర్ రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

రేమిడిచర్ల గ్రామంలో పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు

ఎర్రుపాలెం, మార్చి 11 (మనం న్యూస్): ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో సాగవుతున్న పంటలను, వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తున్న 9 పంటల ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల పరిశీలించారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులను, మొక్కజొన్నలు కత్తెర పురుగును గమనించడం జరిగిందని వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు తెలియజేశారు. నత్రజని ఎరువును మోతాదుకు మించి వాడడం వల్ల వరిలో అగ్గి తెగులు వ్యాప్తి చెందుతుందని కావున నత్రజని ఎరువును ద్రవరూపంలో మొక్కలకు అందించినట్లయితే మొక్కలు నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటాయని తెలిపారు. మొక్కలకు నీటి ఆవశ్యకతను బట్టి తడులను అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ్ భాస్కర్ రెడ్డి , వ్యవసాయ సాంకేతిక జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఖమ్మం రాజు, రేమిడిచర్ల గ్రామ సర్పంచ్ చిన్నం రాజు పురుషోత్తం రాజుగారు, సాంబశివరావు, ఏఈవోలు దాత్రి, సాయి ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా భరత్ విద్యాసంస్థల 30వ వార్షికోత్సవ వేడుకలు

– ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

మధిర టౌన్, మార్చి 11 (మనం న్యూస్): మధిర పట్టణంలోని భరత్ విద్యాసంస్థల 30వ వార్షికోత్సవ వేడుకలను ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవడమే కాకుండా రాజకీయాలలోకి కూడా ప్రవేశించి దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం విద్యాలత వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత,ఎంపీపీ లలిత,బిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

FAREWELL DAY 30th ANNIVERSARY CELEBRATIONS

భరోసా కోఆర్డినేటర్ రాజకుమారిని అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం టౌన్, మార్చి 11 (మనం న్యూస్) : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా భరోసా కేంద్రంలో విశిష్ట సేవకు గాను ఉమెన్ అచీవర్ అవార్డ్–2023 గుండ రాజ కుమారి కోఆర్డినేటర్ భరోసా సెంటర్, ఖమ్మం. రాష్ట ప్రభుత్వం లక్ష రూపాయలు నగదుతో పాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను హనుమకొండలోని కాకతీయ విద్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం ఘనంగా సత్కరించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుండ రాజ కుమారి పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోఆర్డినేటర్ భరోసా సెంటర్ లో ఈమె విధులునిర్వహిస్తున్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అంజలి, భరోసా ఇంచార్జ్,షీ టీం ఎస్ఐ ఉమా పాల్గొన్నారు.

పలువురు బాధితులని పరామర్శించిన ఎమ్మెల్యే

కారేపల్లి రూరల్, మార్చి 11 (మనం న్యూస్) : వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ శనివారం మండలం లో పలువురు భాధితులను పరామర్శించారు. కారేపల్లికి చెందిన గుడిపూడి నాగేశ్వర రావు ఇటీవల ద్విచక్రవాన ప్రమాదంలో కాలువిరగడంతో నాగేశ్వరరావును పరామర్శించి ధైర్యం చెప్పారు. భరత్ నగర్ కాలనీకి చెందిన కందుకూరి గురప్ప గుండె పోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని గురప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిచి, కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల పరిధిలోని సూర్యాతండాకు చెందిన ఆంగోత్ ఠాగూర్ అనే కార్యకర్త కూతురు అనారోగ్యం చెందడంతొ చిన్నారిని పరామర్శించారు. సూర్యతండా సర్పంచ్ సర్పంచ్ భర్త జర్పల హచ్చు తల్లి ఇటీవల మృతి చెందడంతొ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కాంగ్రెస్ రాష్టస్థాయి సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న కనుబుద్ది దేవా

దుమ్ముగూడెం, మార్చి 11 (మనం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ను ఈరోజు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మెన్ కనుబుద్ది దేవ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే , మరియు ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఏఐసిసి వీడియో చైర్మన్ పవన్ ఖేరా, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ , పాల్గొన్నారు. టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి, భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదేం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం గాంధీభవన్లో సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వంగా కలిశారు.

13న ఉచిత నేత్ర వైద్య శిబిరం

రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

భద్రాచలం, మార్చి 11 (మనం న్యూస్) : సోమవారం ఉదయం10గంటలనుండి మధ్యాహ్నం2గంటల వరకుభద్రాచలం పట్టణంలోపాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్‌రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలోఉచితకంటికంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు,కోల్ మైన్ పెన్షనర్స్, హెల్త్ కార్డు కలిగిన వారందరు అర్హులు. పరీక్షల అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి మన కార్యాలయంవద్ద దింపుతారు. వీరికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారు. ఈకేంద్రంకు వచ్చునపుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకు రావాల్సి వుంటుందని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి. గౌరవ అధ్యక్షులు మంగయ్య, నాళం నాగేశ్వరరావు. సుబ్బయ్య చౌదరి. శివప్రసాద్. కిషన్రావు. బదరినాథ్. మాదిరెడ్డి రామ్మోహన్ రావు. తదితరులు తెలిపారు.

వారబంది ఎత్తేసి, నిరంతరాయంగా సాగునీటి సరఫరా చేయాలి

- కల్లూరు జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో రైతు సమస్యలపై సమీక్ష చేసిన ఎమ్మెల్యే సండ్ర
- కల్లూరు, తల్లాడ మండలాల్లో నీటి ఎద్దడికి ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర
- రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- పంటలను ఎండనివ్వం
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు టౌన్, మార్చి 11 (మనం న్యూస్): సాగర్ ఆయకట్టు రైతులు సహా నియోజకవర్గ పరిధిలో రైతులకు పంటలు కాపాడుకునే విధంగా వారభంది ఎత్తేసి నిరంతరాయంగ సాగునీరు అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కల్లూరు లో శనివారం ఎన్ ఎస్ సి నందు కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిధిలోని సాగర్ ఆయకట్టు పరిధిలోని సాగునీరు అందక ఎండిపోతున్న వరి పైరుని, రైతుల విజ్ఞప్తి మేరకు పలు గ్రామాలకు వెళ్లి ఎమ్మెల్యే సండ్ర పరిశీలించారు.ఈ సందర్భంగా కల్లూరు జలవనరుల శాఖ కార్యాలయంలో ఈ ఈ లక్ష్మి నారాయణ తో ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేకంగా సమీక్షించారు.అక్కడే జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ...డివిజన్ పరిది జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పై స్థాయి నుంచి క్రింది స్థాయి అధికారులు వరకు సమన్వయం చేసుకొని నియోజకవర్గ పరిధిలోని సాగర్ ఆయకట్టు పరిదిలో ఉన్న అన్ని మండలాల్లో రైతులు పంటలు చేతికొచ్చే వరకు నీటి సరఫరా సక్రమంగా అందేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రాజెక్ట్ ల్లో సాగునీరు పుష్కలంగా ఉన్నా అధికారుల సమన్వయ లోపంతో కొన్ని ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని, ఇకపై అలా జరగకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. వరి సాగు విస్తీర్ణం ఎక్కువ కలిగిన సత్తుపల్లి నియోజకవర్గంలో వారబంది పద్ధతి ఎత్తేసి నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సంబంధిత శాఖ ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండా సాగునీటి సరఫరాకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, బి అర్ ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డా,, లక్కినేని రఘు, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, జెడ్పీ కో ఆప్షన్ ఎండి.ఇస్మాయిల్, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వర రావు, రైతులు, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, కనగాల వెంకట్రావు, బి అర్ ఎస్ మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, కాటేపల్లి రజినీకాంత్, పోట్రు కిరణ్, చింతనిప్పు సత్యనారయణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పసుమర్తి రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ కట్టా అర్లప్ప, కేతినేని చలపతి రావు, నీలాద్రి డైరెక్టర్ భాణోత్ బాలు, మందడపు అశోక్, భాణోత్ కృష్ణ, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు పనులను ప్రారంభించిన ఎంపీపీ

పినపాక, మార్చి 11 (మనం న్యూస్) : మండల పరిధిలోని మల్లారం, జానంపేట పంచాయతీలలో ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ గుమ్మడి గాంధీ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతరావు కృషితో మండల వ్యాప్తంగా ఉన్న మారుమూల గ్రామాలలో సైతం సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు.నియోజవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే రేగా కాంతారావు సిద్ధంగా ఉంటారని ప్రజల మధ్య ఒకరిగా ఉంటూ నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు కొమరం రాధా బాయ్ బాడీషా మహేష్ ఎంపీటీసీలు గొంది శిరోమణి,పోలిశెట్టి హరీష్,ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య పిఎసిఎస్ అధ్యక్షులు రవిశేఖర్ వర్మ, డైరెక్టర్లు పొనుగోటి కామేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు,బుల్లిబాబు, కొమరం నారాయణ, యువజన నాయకులు గాండ్ల అశోక్,శాఖమూడి అఖిల్ సాయి,జిమిడి సుమన్ ఇర్ప సాంబ తదితరులు పాల్గొన్నారు.

బోధన ఉపకరణాల ప్రదర్శన మేళా

భద్రాచలం, మార్చి 11 (మనం న్యూస్) : స్థానిక భద్రాచలం మదర్ తెరిసా బి.ఎడ్ కళాశాల యందు ఘనంగా టిఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళ నిర్వహించడం జరిగింది. ఛాత్రోపాధ్యాయులు అందరూ తమ బోధన సంబంధ లెర్నింగ్ మెటీరియల్ ను ప్రదర్శిస్తూ వాటి ప్రత్యేకతలు బోధన ఉపకరణాల ప్రదర్శన వల్ల విద్యార్థులకు చేకూరే లాభాలను వివరిస్తూ సబ్జెక్టుల వారీగా వివరించారు. భౌతిక సంబంధ ఉపకరణాలు జీవశాస్త్ర సంబంధం ఉపకరణాలు అత్యంత ప్రభావితంగా ఉండి వచ్చిన అతిథులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం పాఠశాల సిబ్బంది విద్యార్థులు ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు సహకరించిన బి.ఎడ్ కళాశాల అధ్యాపకులను ప్రిన్సిపల్ ,కళాశాల చైర్మన్ తోటమల్ల వెంకటరమణ అభినందించారు.

చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : స్థానిక బైపాస్ రోడ్ ప్రాంతం లో తారక రామ ఆటోనగర్ కో ఆపరేటివ్ సొసైటీ వారి ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసి)కృష్ణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారినిఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు తోట రామారావు, సొసైటీ అద్యక్షులు మహంకాళి మల్లిఖార్జున్ , ఫోర్ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుకేసగాని రవి,బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, ఆయా సంఘాల నాయకులు మట్టా భీమయ్య,గంగవరపు శ్రీనివాస్,ఎస్. కె.పాషా, లక్ష్మణరావు, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు - శుభకార్యానికి వెళ్లి వస్తూ దుర్ఘటన

కొణిజర్ల, మార్చి 11 (మనం న్యూస్): కొణిజర్ల మండలంలోని తనికెళ్ల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన రొంటె రామలక్ష్మణులు (వయసు 50)మృతుడు మరియు ఒగ్గు వీరభద్రం అని ఇద్దరు వ్యక్తులు మండల కేంద్రమైన కొనిజర్లలోని శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా లారీ ని ఓవర్ టేక్ చేసి పెట్రోల్ బంకులోకి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనం అతివేగంగా ఎదురెదురుగా ఢీకొనటంతో రామలక్ష్మణులు అక్కడికక్కడే మృతి చెందగా వీరభద్రానికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన పల్సర్ వాహనదారుడు జరిగిన విషయాన్ని చెప్పి స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి పూర్వపరాలు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శుభకార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి అతి సమీపంలో పెట్రోల్ బంకు వద్ద ఈ ప్రమాదం జరగటంతో విషయం తెలుసుకున్న మృతుని భార్య కమలమ్మ కన్నీరు పెడుతున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

కాంగ్రెస్ కార్పొరేటర్లపై చిన్న చూపా ?

- స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కేటాయింపులో తీవ్ర అన్యాయం
- ప్రతి పక్షాల డివిజన్ లో ప్రజల ఓట్లు అడగరా !
- అభివృద్ధి అంటే అధికార పార్టీ డివిజన్లేన
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

ఖమ్మం, మార్చి 11 మనం బ్యూరో) : ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 50 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు. ఆ ఫండ్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల అభివృద్ధికి ఉపయోగించాల్సి ఉందని అందుకు అనుగుణంగా డివిజన్ కార్పొరేటర్ల సమక్షంలో ఆయా డివిజన్ కార్పొరేటర్ల కు నిధులు పంపిణి చేయాల్సి ఉందని అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్ లకు, ఇండిపెండెంట్ కార్పొరేటర్ల డివిజన్ లకు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అభివృద్ధి అంటే అధికార పార్టీ కార్పొరేటర్ల డివిజన్లు మాత్రమే కాదని అన్ని డివిజన్లు అభివృద్ధి చెందినప్పుడే అసలైన అభివృద్ధి అని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించిన దాన్ని అన్ని డివిజన్లకు సమానంగా పంచాలని విజ్ఞత లేదా అని ప్రశ్నించారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజులనరేంద్ర మాట్లాడుతూ... మంత్రి ఖమ్మం నియోజవర్గానికి ఎమ్మెల్యే నా లేకపోతే అధికార పార్టీ డివిజన్లకే ఎమ్మెల్యే ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఏద్దేవా చేశారు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డ వారిమేనని ఏ పాపం చేసామని ప్రతిపక్షాల డివిజన్లకు ప్రభుత్వ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మా డివిజన్ ప్రజల అగ్రహానికి గురికాకముందే ప్రతిపక్షాల డివిజన్లకు వెంటనే నిధులు కేటాయించాలని లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.అనంతరం కార్పొరేటర్ దుద్దాకురి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు ప్రతి పక్ష పార్టీ కార్పొరేటర్ లను ఆహ్వానించకపోవడం రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. విలీన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వా అన్యాయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు చేరవేస్తూ అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,కార్పొరేటర్లు పల్లెబోయిన భారతీచంద్రం,ముస్తఫారఫీదా బేగం,కోప్పెర సరితఉపేందర్ తదితరులు

‘ఖేలో ఇండియా విజేత‘ సాహితి కీ ఘన సన్మానం

– దుర్గా విరించి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉద్యోగస్తులకు గుండె జబ్బులపై హెల్త్ క్యాంపు

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : ఖమ్మం పట్టణానికి చెందిన వేముల సాహితి ఇటీవల జాతీయ స్థాయి ఖేలో వెయిట్ లిఫ్టింగ్ టోర్నిలో కాంస్య పథకం సాధించి తెలంగాణా రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచింది.ఈ నేపథ్యంలో ఖమ్మం పట్టణం లో గల దుర్గ విరించి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, పే బ్యాక్ టు సొసైటీ, సవ్వడి మొబైల్స్ లు సయుక్తాౕగా సాహితీ కీ దుర్గా విరించి హాస్పిటల్ ప్రంగణం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సాహితీ తో పాటు వారి తల్లి దండ్రులు లను శాలువా కప్పి సన్మానం చేసారు.సాహితీ కీ దుర్గా విరించి హాస్పిటల్ తరఫున జీ ఆర్ ఎల్ ట్రస్ట్ నుండి ఐదు వేల రూపాయలు, మరి కొంత మంది దాతలు పే బ్యాక్ టు సొసైటీ సభ్యులు ఆరు వెలు రూపాయలు, కే దుర్గా ప్రసాద్ కలెక్టరేట్ ఉద్యోగి 5000/-.. మొత్తం గా 16 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లడుతూ వేముల సాహితీ పేద కుటుంబం నుండి వచ్చింది అనీ అన్నారు.తండ్రి రంగారావు ఎలక్ట్రికల్ రిపేర్ లు చేస్తూ కూతుర్ని జాతీయ స్థాయి ప్లేయర్ గా తీర్చి దిద్దరిని కొనియాడారు. ప్రభుత్వం, స్వచ్ఛందం సంస్థ లు మరింత చేయూత ను అందిస్తే మన , తెలంగాణా రాష్ట్రానికి, ఇండియాకీ అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పథకం సాధించి రా దేశానికీ వన్నె తెచ్చి గర్వాౕగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జిల్లా విజిలెన్స్ సభ్యులు గుంతేటి వీరభద్రం, దుర్గ విరించి హాస్పిటల్ డైరెక్టర్ డా కిరణ్ కుమార్ ‘పే బ్యాక్ టు సొసైటీ, వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, సవ్వడి మొబైల్స్ ఓనర్ పి శ్రీనివాస్ లతో పాటు బి సి సంగం జిల్లా అధ్యక్షులు లిక్కి కృష్ణారావు, తహసీల్దార్ ప్రకాష్, జమ్మి జైపాల్ వల్లెపు సోమరాజు,పి రమ్య, మద్దెల విజయ్ పిరంగి రామదాసు, వి రాజు, సాయిబాబు, డి శ్రీనివాస్, అద్వకేట్స్ కే శ్రీనివాస్ కే విజయ్, జి బాబు,వెంకటేశ్వర్ల, రమేష్, బాలస్వామి, ప్రభాకర్, కుటుంబరావు, దుర్గ విరించి హాస్పిటల్ సిబ్బంది తదితరులు సన్మాన కార్యక్రమంలో పాలొన్నారు. అనంతరం దుర్గ విరించి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బల పై హెల్త్ క్యాంపు నిర్వహించారు దాదాపు 100 మంది ఉద్యోగులకు గుండె జబ్బులుకు సంబందించిన వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేసారు.ఈసందర్బంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు, తీవ్ర ఒత్తిడి వల్ల ఈ మధ్య కాలం లో ప్రజలకు గుండెపోటు ఎక్కువగా వస్తుందని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. జీవనవిధానంలో వచ్చిన మార్పుల కారణంగా గుండెపై ఒత్తిడి పెరిగిందినీ ప్రతిఏటా గుండె జబ్బు మరణాల రేటు పెరుగుతోంది అన్నారు.. జీవనశైలిలో వచ్చిన మార్పులను ఇలాగే కొనసాగిస్తే.. ఇబ్బందులు తప్పవు అన్నారు.. మొన్నటి వరకు 50ఏళ్లు పై బడినవారిలో వచ్చే గుండెజబ్బులు ఇప్పుడు 25ఏళ్ల వారిలోనూ కనిపిస్తున్నాయి అనీ ఇందుకు కారణాలు... ఫాస్ట్ ఫుడ్కల్చర్లో మారిన ఆహారపు అలవాట్లు, ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రావడంతో శారీరకంగా శ్రమించాల్సిన అవసరం లేకపోవడం, పోటీతత్వం పెరిగిపోవడంతో మానసిక ఒత్తిడికి లోనవడం, వాతావరణ కాలుష్యం వంటివి ఉన్నాయని అన్నారు.గుండెజబ్బులు వచ్చిన తర్వాత చికిత్స గురించి ఆలోచించడంకన్నా.. ముందుగా అవగాహన కల్పించుకోవడం మంచిదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపు ఆరోగ్యకరమైన గుండె కోసం .. ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలి అని అన్నారు.

ఆర్యవైశ్య కార్పోరేషన్ సాధనే ధ్యేయం

– మార్చి 14న రిలే నిరాహార దీక్ష
– ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారులు మేళ్లచెరువు వెంకటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాల్

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ఆర్యవైశ్యులకు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి వెయ్యి కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారు మేళ్లచెరువు వెంకటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఈనెల 14న ఖమ్మం ధర్నాచౌక్ లో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో 35 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని, వారిలో అనేకమంది పేదలు, మధ్యతరగతి వారు ఆర్థిక ఇబ్బందులతో మగ్గుతున్నారని అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధికోసం.. తాము మూల స్తంభంగా ఉన్నామని, వారికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశయ సాధనకోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడభోమని అన్నారు. ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు తాము నిద్రపోము, నిద్రపోనివ్వమని తెలిపారు. ముఖ్యమంత్రి ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటకు కట్టుబడి వెయ్యి కోట్ల నిధులతో పూర్తి చట్టబద్ధత కల్పించి ‘తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‘ ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణ, ప్రధానకార్యదర్శి గుమ్మడివెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్, కార్యనిర్వహక అధ్యక్షులు వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, సభ్యులు కొంకిమల్ల మృత్యుంజయరావు, వెంపటి జగదీష్, ఆవోపా కృష్ణమూర్తి, విన్నమూరి సుబ్బారావు, బూర్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ షిర్డీసాయి బాబా పాలరాతి విగ్రహం ప్రాణప్రతిష్ఠ

నేలకొండపల్లి, మార్చి 11 (మనం న్యూస్) : నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో ఐదున్నర అడుగులు గల పాలరాతి విగ్రహా దాతలు ఆవుల హరీష్, ఉమా దంపతులు పూజ్య గురుదేవులు అమ్ముల సాంబశివరావు వారి ఆధ్వర్యంలో సాయి ఋత్విక్ లు పి. దనలక్ష్మి ,చైతన్య దేవి,లలిత,వరుది ని మాతాల సమక్షంలో సాయి సేవకులు సాయి ఋత్విక్ లచే హోమ పూజలు నిర్వహించారు,ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహకులు నున్నా నవీన్, దివ్య దంపతులు, చావా శేఖర్ రావు, పురుషోత్తొ, నున్నా రవికుమార్, బాగం హనుమంతరావు ,బాగం హేమంతరావు , భాగం కిషన్ రావు , చావా కోటయ్య, చావా జగన్ ,చావా కిరణ్,చావా ప్రవీణ్, గుడిమళ్ళ మోహన్, గుడిమళ్ళ మధు,నంబురి హరీష్, చావా హరి,చావా నవీన్,కట్టా రాజేష్,కట్టా రామకృష్ణ,భాగం ప్రసాద్ ,భాగం రాధాకృష్ణ పెద్దినేని వినోద్ ,కట్టా అప్పారావు,బెల్లం వరుణ్ ,ఇంటూరి రామారావు,మేదరమట్ల ప్రదీప్ మరియు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలుఅందరూ పాల్గొన్నారు

వైఆర్కే వైద్య శిబిరానికి విశేష స్పందన

ఖమ్మం గాంధీచౌక్, మార్చి 11 (మనం న్యూస్): అమర్ జీవి డాక్టర్ ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి ట్రస్ట్ పేరుతో నెల నెల వైద్య శిబిరం ఖమ్మం గుమస్తా సంఘంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డాక్టర్ దోరేపల్లి శ్వేత డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్ డాక్టర్ పొన్నం సుబ్బారావు డాక్టర్ సుబ్బారావు కేయూ భాస్కర్ డి నాగేశ్వరరావు పి వెంకటేశ్వరరావు వైద్య శిబిరం నిర్వహకులు ఎర్ర శ్రీకాంత్. చార్లెస్. బండారు రమేష్. ఎర్ర శ్రీనివాసరావు. బండారి వెంకయ్య పత్తిపాక నాగ సులోచన శీలం వీరబాబు సారంగ పాపారావు శోభన పోయిన వెంకటేశ్వర్లు ఇంటూరు శేఖర్ హుస్సేన్ రామారావు తదితరులు పాల్గొన్నారు

మోటమర్రి ఇందిర మృతి పట్ల సంతాపం తెలిపిన నెల నెలా.. వెన్నెల

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్): నెల నెలా.. వెన్నెల కార్యక్రమ నిర్వాహకులలో ఒకరు ‘‘ఆర్క్స’’ అధ్యక్షులు మోటమర్రి జగన్మోహన్‌రావు సతీమణి ఇందిర శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. వారి మృతి పట్ల నెల నెలా వెన్నెల నిర్వాహకులు ఇందిర భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఇందిర భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపిన వారిలో నెల నెలా వెన్నెల నిర్వాహకులు ఎ. సుబ్రహ్మణ్యకుమార్ ఆర్క్స ప్రధాన కార్యదర్శి, కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, కార్యదర్శి డాక్టర్ వేల్పుల విజేత, యాంకర్ రవీందర్, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు నామ లక్ష్మినారాయణ, వేముల సదానంద్, జిల్లా నాయకులు నందిగామ కృష్ణ, కొండల్‌రావు, విఠల్‌రావు, హిమామ్ పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక వత్తిడికి గురికాకుండా ధైర్యంతో చదువులో రాణించాలి

– ప్రముఖ వైద్యులు యార్లగడ్డ రంజిత్

– విద్యార్థులు చదువుతో పాటు పోరాటాలలో కూడా రాణించాలి

– యస్. యఫ్. ఐ చేస్తున్న ప్రయత్నం అభినందనీయం.

– ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

–టాలెంట్ టెస్ట్ కి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

–యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు తుడుం.ప్రవీణ్.

–యస్.యఫ్.ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పదవ తరగతి టాలెంట్ టెస్ట్.

ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్) : విద్యార్థులు మానసిక వత్తిడితో గురికాకుండా ధైర్యంతో చదువులో రాణించాలని ప్రముఖ వైద్యులు యార్లగడ్డ రంజిత్ గారు పిలుపునిచ్చారు.యస్. యఫ్.ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మండల, పట్టణ స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ టాపర్స్ కి స్థానిక మంచికంటి భవన్ లో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పేపర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక వత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో దైర్యంగా చదవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మరో అతిథి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలలో కూడా రాణించాలని యస్.యఫ్.ఐ చేస్తున్న ప్రయత్నం అభినందనియం అని విద్యార్థులు చదువులో రాణించాలని ఆయన అన్నారు. యస్. యఫ్. ఐ జిల్లా అధ్యక్షుడు తుడుం. ప్రవీణ్ మాట్లాడుతూ యస్. యఫ్.ఐ ఆధ్వర్యంలో గత ఇరవై అయిదు సంవత్సరాలుగా మండల,జిల్లా స్థాయిలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని,జిల్లా స్థాయిలో టాపర్స్ గా వచ్చిన పది మంది విజేతలకు బహుమతులను ప్రదనోత్సవం చేస్తామని ,టాలెంట్ టెస్ట్ విజయవంతానికి సహకరించిన ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు,విద్యార్థులకు అందరికి ఆయన ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు సందీప్, శ్రావ్య ,షరీఫా, ప్రవళిక, స్నేహ, వీరేందర్, ఉపేందర్, కావ్య ,నవ్య పాల్గొన్నారు.

ఉన్నత శిఖర అధిరోహణకు..'చదువే' ఏకైక కవచం..!

SR ఠాగూర్
శ్రీ క్రాంతి

- విద్యతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యం..
- జిల్లా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత..
- ఉత్సాహంగా ..ఆనందంగా .. 'ఠాగూర్' విద్యాసంస్థల్లో వార్షికోత్సవ వేడుక..

వైరా, మార్చి 11 (మనం న్యూస్) : విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే చదువు అనే కవచం ధరించాలని ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ మేనేజర్ భద్రాద్రి కొత్తగూడెం ఎంప్లాయిట్ ఆఫీసర్

స్థా వేల్పుల విజేత పేర్కొన్నారు వైరాలో శనివారం ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల, ఠాగూర్ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరయ్యారు

ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధనకు స్కిల్స్ ఎంతో దోహదపడతాయన్నారు ఉన్నతంగా ఎదిగి కన్న తల్లిదండ్రులకు చదువు చెప్పిన పాఠశాలకు ఉన్న ఊరుకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని ఆమె కోరారుమరో ముఖ్య అతిథి వైరా ప్రాంతీయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన విద్యనందిస్తూ రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తున్నందుకు యాజమాన్యాన్ని అధ్యాపకులను విద్యార్థులను అభినందించి రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు బహుమతి ప్రధానోత్సవం చేశారు.అధికారి వేల్పుల విజేతకు శంకర్ నాయక్ లను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించింది.. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేటర్ తాటిపల్లి సుధీర్, విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు, జెవివి జిల్లా నాయకులు బి రామకృష్ణ, మజీద్,ఆధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై బిఆర్ఎస్ ఆగ్రహం

– దిష్టిబొమ్మ దహనం.. క్షమాపణ చెప్పాలని డిమాండ్

చర్ల, మార్చి 11 (మనం న్యూస్) : ఎమ్మెల్సీ కవిత పట్ల తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖలపై బిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చర్లలోని అంబేద్కర్ సెంటర్లో బండి సంజయ్ దిష్టిబొమ్మని బిఆర్ఎస్ శ్రేణులు దహనం చేసి నిరసన తెలిపారు. కవితసహా తెలంగాణ మహిళలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్కి వ్యతిరేకంగా పెద్దపెట్టున బిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. మహిళల పట్ల సంజయ్ అమర్యాదకరంగా మాట్లాడితే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ చర్ల మండల అధ్యక్షులు సోయం రాజారావు, చర్ల పీఏసీఎస్ అధ్యక్షులు పరుచూరి రవికుమార్, బిఆర్ఎస్ చర్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, బిఆర్ఎస్ నాయకులు తోటపల్లి మాధవరావు, కాకి అనిల్, గొర్ల రాజబాబు, గుమ్మడి రమేష్, తుర్రం రవికుమార్, కవ్వాల రాము, గోరంట్ల వెంకటేశ్వరరావు, తడికల బుల్లెబ్బాయి, పార్టీ సోషల్ మీడియా ఇన్ఛార్జి పంజా రాజు, మేడబత్తిని గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

రేపు మండల సర్వసభ్య సమావేశం

– ఎంపీడీవో మంద మంగమ్మ

ఆళ్లపల్లి, మార్చి 11 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం 14-03- 2022 నా ఉదయం 10 గంటలకు ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో మంద మంగమ్మ తెలిపారు, ఈ సర్వసభ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు

మల్బరీ సాగు ఎకరానికి లక్ష ఆదాయం

– జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 11 (మనం ప్రతినిధి) : మల్బరీ సాగు చేస్తే ఎకరానికి లక్ష ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం, పూసుగుడెం, రాంపూర్ గ్రామం, చుంచుపల్లి మండలంలో సాగు లో ఉన్న మల్బరీ తోటలను మరియన్న సందర్శించి, పలు సస్యరక్షణ పద్ధతులను, సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు తెలియచేసారు. పట్టు పురుగుల పెంపకం, షెడ్ నిర్మాణం, మల్బరీ తోటల పెంపకంపై అవగాహన, రాయితీలు, ప్రోత్సాహకాలు తదితర అంశాల గురించి రైతులకు వివరించారు. మంచి మార్కెట్ వుండి, ఎలాంటి దళారి వ్యవస్థలు లేని పట్టు పరిశ్రమకు మంచి డిమాండ్ ఉందని, లాభదాయకమని తెలిపారు. మల్బరీ తోటలను ఆయిల్ పామ్ తోటల లో అంతర పంటగా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సున్నం. గోపయ్య, రవి, సెరికల్చర్ ఆపిసర్ సిహెచ్ కామేశ్వర్ రావు, కార్యాలయ ఆపిసర్ సముద్రాల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పినతండ్రి పార్థివ దేహం వద్ద విలపించిన రాములు నాయక్

కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 11 (మనం ప్రతినిధి) : వైరా ఎమ్మెల్యే, జూలూరుపాడు మండల వాస్తవ్యులు లావుడియా రాములు పినతండ్రి లావుడియా ఫకీరు పార్థివ దేహం వద్ద ఎమ్మెల్యే తన పినతండ్రి మరణం తట్టుకోలేక చిన్నపిల్లవాడిలా విలపించారు. జూలూరుపాడు మండలం, బోజ్యా తండా గ్రామ పంచాయతీకి చెందిన పినతండ్రి లావుడియా ఫకీర్ అనారోగ్యంతో మరణించారు. విషయాన్ని తెలుసిన వెంటనే, శనివారం ఉదయమే, తన పినతండ్రి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులు మధ్యకు చేరుకోగానే ఎమ్మెల్యే రాములు నాయక్ దుఃఖాన్ని తట్టుకోలేక విలపించారు. స్వయానా ఎమ్మెల్యే నే అన్ని భేషధాలు విడిచి దుఃఖాన్ని తట్టుకోలేక విలపిస్తుండగా గంభీరమైన వాతావరణం నెలకొంది. అనంతరం తన పిన్ని తండ్రి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ ప్రాంతాన్ని వీడలేక చాలా సేపు అక్కడే ఉండి తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో ఉన్న తన బంధువులు అంతా పలకరించిన అనంతరమే అక్కడి నుండి బయలుదేరారు.

మండిపడ్డ...

(మొదటి పేజీ తరువాయి)

పాలించే అవకాశం కల్పించారని గుర్తు చేశారు.మహిళా సమాజం తల దించుకునేల నేడు బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని, భేషరతుగా కవిత గారికి క్షమాపణ చెప్పాలన్నారు. బిజేపి వాళ్ళ మీదకు సీబీఐ పోదు... ఈడీ పోదు. కానీ ప్రతిపక్షాలపై మాత్రం ఈడీ, సిబిఐ వేటకుక్కల మాదిరిగా పంపిస్తారని, ఒకవేళ మీ పార్టీలో చేరగానే అన్ని మాఫీ అవుతాయి అని ధ్వజమెత్తారు.

మీ వేట కుక్కలకు తెలంగాణ బిడ్డలు భయపడరని, బిజెపి మెడలు వంచే రోజు... పాతాళానికి పంపే రోజులు దగ్గరకు వచ్చాయి. ఈ కేసులకు భయపడమని స్పష్టం చేశారు.డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు రావూరి కరుణ, అలియా, సరస్వతి, విజయ నిర్మల, తోట ఉమరాణి, మాటేటి అరుణ, గజ్జెల లక్ష్మీ, రాపర్తి శరత్, వలరాజ్, నాయకులు తోట రామారావు, తోట వీరభద్రం, శోబారాణి, షకీనా కొల్లు పద్మ, తార, రమాదేవి, తాజుద్దీన్, దేవభక్తుని కిషోర్, బొమ్మెర రాంమూర్తి, కన్నం ప్రసన్న, రాంమోహన్, ముక్తార్, ముజాహీద్, నెమలి కిషోర్, మాటేటి కిరణ్, వంకుడోత్ సురేష్, రహీమ్, షంశుద్దిన్, ఈ. బిక్షం, ఉస్మాన్ సైదా రావు, తీగల నర్సింహరావు, బి.నాగేశ్వరరావు, వీరేందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

చెట్లను మింగేస్తున్న...

(మొదటి పేజీ తరువాయి)

వాటిని కట్ చేసి తరలించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇది ఇలా ఉండగా సీతానగరం గ్రామానికి చెందిన గీత అనే పేరు మీద 26 చెట్లకు అనుమతి తీసుకున్నట్లు తెలుపుతూ వైరా మండల పరిధిలో పాలడుగులో సీతానగరం పేరుతో మరో 20 చెట్లను అక్రమంగా కట్ చేసి ఇదే వ్యాపారి తరలించే ప్రయత్నం చేస్తున్నాడు.అధికారుల దృష్టికి సమాచారం తీసుకువెళ్లిన కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.అంతేకాదు సమచారం తెలిపిన వారి గురించి కర్ర వ్యాపారికి నీపై ఆరోపణలు వినిపిస్తున్నాయ చెప్పి జాగ్రత్త తీసుకోవాలంటూ ముందుస్తు సమచారం అందజేస్తున్నారు.దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకపోయినా జాగ్రత్త వహిస్తూ వ్యవసాయ క్షేత్రంలో ఉన్నటువంటి, టేకు, మామిడి చెట్లను రాత్రీ వేళ్లలో నరికి వేస్తూ ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు.వన సంపద సంరక్షణ కోసం తీసుకువచ్చిన వాల్టా చట్టం అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారుతోంది.

నిర్లక్ష్యంగా అటవీశాఖా అధికారులు..

ఇప్పటికే రాష్ట్రంలో 33 శాతం ఉన్న అడవులను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ హరితహారాన్ని నీరు కారుస్తూ మధిర డివిజన్ పరిధిలోని బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంతో పాటు,సీతానగరంలో అక్రమంగా కలపను రవాణా చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.ఈ విషయం అధికారులకు తెలిపినా చూసి చూడనట్లుగా వ్యవహరించడమే కాకుండా సదరు ఆధునిక యంత్రాలను వినియోగించే గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లో తరలిస్తున్నారు.

అధికారులకు నెలవారీ మామూళ్లు ?

మండల పరిధిలోని కలప అక్రమ రవాణా స్మగ్లర్ ఎవరికీ కనిపించకుండా తమ అనుచరులతో అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెప్పిస్తున్నట్లు మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. నెలవారీ మామూళ్ల కి అలవాటు పడ్డ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడంతో కలప రవాణా స్మగ్లర్ది ఆడిందే ఆట పాడిందే పాట లాగా తమ దందాను మూడు పూలు ఆరు కాయలలాగా కొనసాగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

నేటి ఆత్మీయ సమ్మేళనానికి..

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం ఏ విధంగా ఉంటుందనేది తెలుసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సత్తుపల్లి ప్రజానీకం ఆసక్తి నెలకొంది,

దయానంద్ హాజరవుతారా లేదా...?

పొంగులేటి ముఖ్య అనుచరుడైన డాక్టర్ దయానంద్ విజయకుమార్, దూరంగా ఉండటంతో సమ్మేళనంలో హాజరవుతారా హాజరవురా, మీరు ఇరువురి ఎగ్రబాటు శాశ్వతంగా ఉంటుందా అనే ప్రశ్నలకు రేకెత్తిస్తుంది, ఈ సమ్మేళనంతో సత్తుపల్లిలోని కార్యకర్తలు ముఖ్య నాయకుల్లో కొత్త ఉత్సాహంతో నింపడంతో పాటు, నియోజకవర్గ పొంగిలేటి అభ్యర్థి ఎవరు అనేది ప్రకటించే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి, ఈ కార్యక్రమంలో ఆయన వెంట గౌరీ గూడెం, సర్పంచ్, మందపాటి ముత్తారెడ్డి, మల్లిరెడ్డి మురళి రెడ్డి, మానస నాని, దొడ్డ శ్రీనివాసరెడ్డి, తో పాటు పలువురు పొంగిలేటి అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు,........